# అనుస్మరణ







# రఘువంశం లో

# వ్యక్తిత్వ వికాస సూత్రములు

బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గురువుగారి ప్రవచనం నుంచి.

# రఘువంశం లో వ్యక్తిత్వ వికాస సూత్రములు

పూజ్య గురువులు **బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు** యూట్యూబ్ మాధ్యమంగా మే 18 - జూన్ 2ను వరకూ చెప్పిన **కాళిదాస విరచిత రఘువంశం** ప్రవచనామృతం, మా శ్రీగురుభ్యోనమః బృందం లో ఆగష్టు - నవంబర్ 2021 కు గాను పాఠ్య అంశము గా అధ్యయనం చేశాము. అందు నుంచి సేకరించిన కొన్ని **వ్యక్తిత్వ వికాస సూత్రాలు** గురువుగారి అనుగ్రహం వలననే రాయటం జరిగింది.

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు,

- రాధికా కామేశ్వరి.

## రఘువంశం - Day 1

- పుణ్యశ్లోకుల చరిత్ర వింటే మన పాపాలు పోయి మనసు శాంతిస్తుంది.
- ఎప్పుడూ ఏది వింటుంటామో అదే మన సంస్కారంగా కూడా మారుతుంది.
- సూర్యవంశీయులు, ఫలం సాధించే వరకూ కృషి చేసేవారు.
- తగిన సమయంలో సరైన పని చెయ్యాలి.
- వినయంతో పెద్దల్ని మెప్పించాలి
- విద్యకోసమే బాల్యము.
- భారతీయ వాఙ్మయానికి ధర్మమే ప్రాణము.
- అసత్యము చెప్పి సమర్థించుకోరాదు.
- ధర్మం కోసం చేసే పనిని, తద్వారా వచ్చిన జయాన్ని యశస్సు అనాలి.
- ఆత్మజ్ఞానం తో శరీరాన్ని మనం విడిచిపెడితే అది యోగం/ముక్తి.

- చెయ్యగలిగే సమర్ధత లేక , చెయ్యాలనే ఉబలాటంతో చేస్తే దాన్ని చపలత్వం అంటారు.
- జ్ఞానము శిక్షణవలన లభిస్తుంది
- తాను ఏం చెయ్యాలనుకుంటున్నాడో , అది సంపూర్ణంగా తెలియటమే జ్ఞానం.
- కర్మ క్షయానికి ధర్మబద్ధమైన జీవితం అవసరం.
- **మానసిక దృఢత్వానికి:**
    - జ్ఞానం కలిగి కూడా మౌనం గా ఉండటం.
    - సమర్థుడై కూడా క్షమ కలిగి ఉండటం.
    - త్యాగము చేసి కూడా పొగడ్త కోరుకోకపోవటం.
    - సృష్టి లో ఏది సాధించాలన్నా , విషయముల పట్ల ఆకర్షణ అనురక్తీ ఉండరాదు.
    - 
- వైరాగ్యం, విద్య, ధర్మము వలన గౌరవించదగ్గ పెద్దతనము వస్తుంది.
- సత్పురుషుడు శత్రువర్గంలో ఉన్నా గౌరవించాలి , దుష్టుడు ప్రియవర్గంలో ఉన్నా విడిచిపెట్టాలి.
- మంచివాడినే బంధువు అనుకోవాలి. దుష్టుడిని శత్రువు అనుకోవాలి.

## రఘువంశం - Day 2

- వేదముల రహస్యములు దాగి ఉన్న రచనలే మహాకావ్యాలు.
- సమిధలు, పువ్వులు, అక్షింతలు, దర్భలు పట్టుకున్నప్పుడు, జపతపాలు, హోమం, అర్చన చేస్తున్నప్పుడు విప్రులకు దణ్ణం పెట్టరాదు. ( Saluting them at that time may distract them)
- పరాయివారు ఎవరూ ఆక్రమించకముందే అద్భుతమైన నాగరికత భారత దేశం లో ఉంది.

- ఏ దేశం లో అధికారం జ్ఞానం ముందు పాదాక్రాంతం అవుతుందో , ఆ దేశం బాగుపడుతుంది.
- భగవంతుడు అనుకూలిస్తేనే మన ఆలోచనలు పనిచేస్తాయి.
- దైవానుకూలతని సమకూర్చగలవాడే మహర్షి.
- మంత్రబలం ఎదురుగాలేని శత్రువులను కూడా కొడుతుంది. రాకముందే ఆపదలను తీసెయ్యగలదు.
- యజ్ఞ సంస్కృతి - భారతీయ ఋషులు ఏర్పరచిన అద్భుతమైన విజ్ఞానము.
- నిరంతర శాస్త్రాధ్యయనం వలన బ్రహ్మ వర్చస్సు వస్తుంది.
- తననూ, తన పూర్వీకులనూ తరింపచేయటానికే పిల్లలు ఉండవలసింది.
- ఆలయమూ , అశ్వత్థము , వటము వంటి దివ్య వృక్షములు, మహాత్ములూ , వేదవేత్తలూ , గోవూ - ఇవి కనపడినప్పుడు దాటి వచెయ్యకూడదు. ప్రదక్షిణ క్రమంలో రావాలి.
- పూజించవలసిన వాళ్ళని పూజించకపోతే పాపం వస్తుంది. శ్రేయస్సుకి అడ్డంకి.
- విద్య నిరంతర అభ్యాసము వలననే వస్తుంది.
- దేశకాలాల బట్టి ధర్మాన్ని ఆచరించాలి. ( అన్ని చోట్లా మన ఇంట్లో ఉన్నట్టు ఉండరాదు).
- శ్రద్ధ ను అనుసరిస్తూ విధి ఉండాలి. విధి అనగా శాస్త్రానుష్ఠానాము.
- శ్రద్ధ లేకపోవటం వలన చాలా కర్మలు విఫలం అయిపోతూ ఉంటాయి. శ్రద్ధ బట్టే ఫలము . శ్రద్ధ ఎంత బలంగా ఉంటుందో ఫలితం అంత గట్టిగా ఉంటుంది.

## రఘువంశం - Day 3

- గోసేవ అనేక పాపములను పోగొడుతుంది.
- ఎప్పుడూ చురుకుగా , ఈ పని ఎలా అయినా సాధించాలి అనే positive thought తో ఉండటాన్ని ఉత్సాహం అంటారు.
- మహాత్ముల జనన గాధలు వింటే లోక కళ్యాణం కలిగిస్తుంది.
- శాస్త్ర కర్మలతో చేసిన సంస్కారములు వలన మన శరీరం లో మనకి కనబడని దోషాలు పోతాయి, మన కంటితో చూడలేని దివ్యత్వం ప్రవేశిస్తుంది.
- అర్హుడైన విద్యార్థియందు గురువులిచ్చిన విద్య తప్పకుండా ఫలిస్తుంది.
- ఒక వీరుడు మరొక వీరునియొక్క వీరత్వాన్ని చూసి శ్లాఘించకుండా ( మెచ్చుకోకుండా ) ఉండలేడు.
- సద్గుణాల చేత అన్నిచోట్లా విజయాన్ని సాధించవచ్చు.
- విధిని అతిక్రమిస్తే ఫలం దక్కదు.
- ఎప్పుడూ కోప్పడుతూ, దండిస్తూ , శిక్షిస్తూ ఉంటే ఎదుటివారి మనసులో మన పట్ల గౌరవం తొలగిపోతుంది.

## రఘువంశం - Day 4

- మహర్షుల తపశ్శక్తి నక్షత్ర రూపంలో ఉంటూ విశ్వగమనానికి ప్రధానంగా సహకరిస్తుంది.
- యజ్ఞములు లోకహితానికి క్రియాకాలం లోనూ, ఫల కాలం లోనూ ప్రయోజనకారములు.
- మేధావుల్ని గౌరవించే అధికారానికే శాశ్వతత్వం ఉంటుంది.
- ఎక్కడ, ఎప్పుడు ఎంత మేరకు ప్రతిభ ప్రకటించాలి, ఎప్పుడు ఏది చెయ్యాలో తెలియటం విజయం సాధించేవారి లక్షణం.
- ప్రతాపం ఉందని అన్నిచోట్లా చూపించరాదు .

❖ అందరికీ ఉపయోగం కలిగించే ఆశ్రమం గృహస్థాశ్రమం.

## ❖ రఘువంశం - Day 5

❖ ధీరువుకు దయాగుణం ముఖ్యం.

❖ సాత్వికత పెంపొందితే,భగవంతునిపై భక్తి కలుగుతుంది. సత్వగుణం పెంపొందటానికి కళలతో పరిచయం ఉండాలి. సంగీత, సాహిత్య కళలను ఆస్వాదించాలి.

❖ యవ్వనం లో వినయము ( ఇంద్రియ నిగ్రహం) ఉండటం గొప్ప.  గురువులతో శాస్త్ర పరిజ్ఞానం లో శిక్షణ పొందటం అనేది వినయము.

❖ వైరాగ్యం కలిగిన, బాధ్యతలు తీరేవరకూ ప్రవృత్తిమార్గంలోనే ఉండాలి.

❖ లౌకిక సుఖాలు ఎప్పటికైనా పోయేవే. ఎప్పటికైనా లోకానికి మనం మిగలము, మనకి లోకం మిగలదు.

❖ ధర్మశీలులు తాము తలపెట్టిన పనిలో ఫలం లభించేవరకూ పట్టుదలతో కృషి చేస్తూ ఉంటారు.

❖ పరమాత్మ అనుభవం వచ్చేవరకూ ధ్యానం చెయ్యాలి.

❖ పరం మీద దృష్టి పెట్టుకుని, ఇహం లో జీవించాలి.

## రఘువంశం - Day 6

❖ పౌరుషమంటే పురుష ప్రయత్నం.

❖ జీవుడు ముక్తుడు అయ్యేది రుణత్రయ (దేవరుణం, ఋషి రుణం, పితృ ఋణం) విమోచన అయ్యాకే.

❖ తేజస్సు ఎప్పుడూ ధర్మాచరణ వల్లే కలుగుతుంది.

❖ జ్ఞాని మాత్రమే జ్ఞానిని గుర్తించగలడు.

❖ స్థిరమైన మనస్సు అనగా - సుఖానికి పొంగిపోకుండా, దుఃఖానికి కృంగిపోకుండా ఉండటం.

❖ త్రిలోకాలలో ధర్మము నిలిపేవాడు ఇంద్రుడు.
❖ ఉన్నతమైనది, ఉత్తమమైనది సాధించాలంటే సుగుణాలు, నిగ్రహము ఉండాలి.
❖ వియోగాలు జన్మ రుణ బంధాలపై ఆధారపడి ఉంటాయి.
❖ కర్తవ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టరాదు.
❖ దేహధారులైన జీవులకి కర్మలననుసరించి వారి తరువాతి గతులుంటాయి.
❖ మనసులో అజ్ఞానం నిండిపోతే గురువాక్యాలు ఎక్కవు.
❖ 99% వ్యాధులకు మనోవ్యాధులే కారణం.
❖ శరీరం ఇంకా మిగలదు అని తెలిసినప్పుడు సద్గతులకోసం ప్రయత్నించాలి.

## రఘువంశం - Day 7

❖ ప్రకృతి, పాలకులు, దేవతలు కూడా ఎవరు తమ కర్మాణి చక్కగా పాలిస్తారో, వారికి తప్పక ఫలితాలను ఇస్తారు.
❖ వ్యసనము పతనము చేస్తుంది.
❖ పుణ్య శ్లోకుల కథలు వినటం వలన పాపాలు పోతాయి.
❖ భగవత్ స్మరణ మన సాధన, స్ఫురణ ఆయన కృప, కరుణ.
❖ రాముడు పరబ్రహ్మ. ఆయన ఒక వంశానికి పరిమితుడు కాదు. ప్రపంచం అంతా రామమయం.

## రఘువంశం - Day 8

❖ అల్లకల్లోలంగా ఉన్న మనసుతో భగవంతుణ్ణి వెదుకలేము. అభ్యాసయోగమనగా అష్టాంగయోగము. ఆ యోగముతోనే మనసుని నిగ్రహం చెయ్యగలం.
❖ ఎంత ధర్మబద్ధమైన జీవనం కొనసాగిస్తామో, అంత తపోజీవనం కూడా ఉండాలి.
❖ పరమాత్ముడిని పొందటానికి, తరించటానికి ఉండే సాధనములని ఉపాయములు అంటారు. ఉపాయములు ఆగమములలో నించి వచ్చాయి.
❖ భగవంతునియందు పూర్తిగా మనసు నిలిపినవారు తిరిగి సంసారచక్రం లోకి రారు.

- ప్రపంచం మీద రాగం ఉన్నంతకాలం పరమాత్మ దొరకడు.
- మన శ్రేయస్సుకోరి చెప్పేది ఆప్త వాక్యం. భగవంతుణ్ణి తెలుసుకోటానికి ఆప్తవాక్యం శాస్త్రమే.
- తమోగుణం ఆక్రమించటం వలన సత్వ, రజో గుణములు తగ్గిపోతాయి.
- మంచితనానికి ఫలం భగవత్ప్రాప్తి.
- సంపద ఎంత ఉన్నా అణుకువ ఉండాలి.
- విద్యవల్ల కలిగిన జ్ఞానాన్ని చక్కగా వినియోగించటం వినయము.
- ఎక్కడ దోషమూ, దుఃఖమూ ఉండదో అక్కడే స్వర్గం.

## రఘువంశం - Day 9

- చతుర్విధ పురుషార్థాలూ సాధించినప్పుడే మనిషి పరిపూర్ణుడు అవుతాడు. రాముడి పాద పద్మాలు ఆశ్రయిస్తే, చతుర్విధ పురుషార్థాలూ లభిస్తాయి.
- పరాక్రమవంతుడైతే బాలుడైనా గొప్పవాడే.
- ఏదైనా పర్వం వచ్చినా, ఎక్కడికైనా బయలుదేరుతున్నా తల్లితండ్రులకి చెప్పి ఆశీర్వచనం తీసుకోవాలి.
- మాతాపితృ భావం, గురు భావం లో దైవత్వం ఉంది.
- సందేహం వదిలి శాస్త్ర వచనం పాఠించాలి.
- పుణ్యము చేసిన ధార్మికుల సంకల్పం, కల్ప వృక్షమువలె వెంటనే ఫలిస్తుంది.
- మన పూర్వీకులు చేసిన సత్కర్మలు పరంపరాగతంగా మనం ఆచరించాలి.

## రఘువంశం - Day 10

- ఎవరు పూజ్యులో వారిని పూజించాలి. ( తాను జయించిన పరశురాముని పాదాలపై పడటం , రాముని కీర్తికి ఉదాహరణ).
- కష్టానికి కుంగిపోనీ, సుఖానికి పొంగిపోని ఒక స్థితప్రజ్ఞ లక్షణం రామునికి ఉన్నది.
- సంఘటన బట్టి మనసు చెదిరిపోకూడదు. దృఢత్వం ఉండాలి.

- సత్పురుషులు మెచ్చుకునేలా జీవించటమే ధన్య జీవితం.
- తన పాపాలను పోగొట్టుకోవటం కోసం చేసే కర్మ కి శుద్ధి కర్మ అని పేరు.

## రఘువంశం - Day 11

- రాముణ్ణి స్మరించటం మాత్రం చేత మనం పవిత్రులం అవుతాము. ఒక్కసారి రాముడికి నమస్కరిస్తే ఎన్నో జన్మల ప్రారబ్ధకర్మలు నశిస్తాయి.
- శత్రువైనా, వారి గొప్పదనాన్ని ప్రశంశించటం ఉత్తమమైన వీరుల లక్షణం.
- యజ్ఞ యాగాదులవలన లోకములో రజో, తమో గుణముల వలన కలుగు దోషాలు పోయి శాంతి లభిస్తుంది.
- వచ్చిన పెద్దలకు ముందుగా నమస్కారాలు చెయ్యాలి.

## రఘువంశం - Day 12

- గొప్ప వ్యక్తి యొక్క వ్యక్తిత్వం ఇతరులను గౌరవించటంలో తెలుస్తుంది.
- ఏ సమయంలో ఏది చెయ్యాలో అది చెయ్యాలి. (రామచంద్రుడు తన పరిపాలనలో అన్నీ సకాలం లో చేసాడు)
- వాకు జ్ఞాన స్వరూపం. చక్కగా మాట్లాడారు అంటే, చక్కని జ్ఞానం ఉందని అర్థం.
- ధర్మబద్ధంగా ఆర్జించిన కీర్తిని యశస్సు అంటారు.
- భగవదారాధన మనసుకి శాంతిని, సమాధానాన్ని ఇస్తుంది.
- ధర్మమూ కఠినమైనది.
- రాజా గుణం వలన, అహం, మమ అనే భావాలు కలుగుతాయి.
- అన్నిసంపదలూ ఉంటూ, దేనిమీదా మమకారం లేకపోవటం గొప్ప లక్షణం (ఉదాహరణ - శత్రుఘ్నుడు).

## రఘువంశం - Day 13

- మంత్ర స్వరం దేవతా స్వరూపం.
- గోచరాత్మకమైన జగత్తంతా పరమాత్మని ఆధారం చేసుకుని ఉన్నది.
- తిండిపండించే వాణ్ణి గౌరవించినప్పుడే దేశం బాగుంటుంది.

## రఘువంశం - Day 14

- మహాత్ములు కోపం విషయంలో పట్టుదలతో ఉండరు.
- బ్రాహ్మీ ముహూర్తం లో బుద్ధికి ప్రసన్నత ఉంటుంది. ఏ విషయమైనా గ్రహించగలిగే కుశాగ్రబుద్ధి ఉంటుంది.
- మన శాస్త్రాలలో చెప్పే సంస్కారాలన్నీ మానవదేహం లో దివ్యత్వాన్ని ఆపాదించటానికి చేసేవే.
- **నాయకత్వ లక్షణాలు :**
- పది మందిని నిర్వహించేవారు, అవతలి వారి విశ్వాసం తమపై ఉండేలా ప్రవర్తించాలి.
- ముఖంపై చిరునవ్వు ఉండాలి. ప్రసన్నమైన ముఖం ఉండాలి.
- ధర్మిష్ఠులైన మిత్రులు ఉండాలని కోరుకోవాలి.
- అలసత్వం ఉండరాదు.
- శత్రుమిత్రులయందు సమభావం ఉండాలి.
- చెప్పిన పని చేసినవారికి వెంటనే వారు తృప్తి పడేలా దానం కానీ, బహుమానం కానీ
- ఇవ్వాలి.
- **Life Management :**
- వయస్సు, సౌందర్యం, సంపద, కులము ఉంది కూడా అహంకారం ఉండకుండా ఉండాలి.
- నిత్యా శత్రువులను (అరిషడ్ వర్గాలను) నిగ్రహించాలి.
- కాల నియమాలు, సమయ పాలన ఉండాలి.
- కొన్ని రహస్యాలను కార్య సాఫల్యం దాకా గోప్యంగా ఉంచాలి.

❖ తగినంత నిద్ర శరీరానికి అవసరం.

## రఘువంశం - Day 15

❖ ధర్మ, అర్ధ, కామాల ప్రయత్నం లో ఒకదాని వలన మరొకటి దెబ్బతినకూడదు.

❖ ప్రాతః కాలం లో సూర్యుడిని చూస్తే పాపాలు పోతాయి. అదే విధం గా - అగ్నిహోత్రుడు, కపిల గోవు, యజ్ఞములు చేసే వారు, రాజు, భిక్షువు, సమముద్రము వీరి దర్శనం వలన పాపాలు పోయి, హితం కలుగుతుంది.

❖ యజ్ఞము చేసినప్పుడు దక్షిణ సంవృద్ధిగా ఇవ్వాలి.

❖ ప్రతివారూ జీవితాన్ని సార్ధకపరచుకునే ప్రయత్నం చెయ్యాలి.

❖ స్వర్గానికి వెళ్ళటం మోక్షం కాదు. వానప్రస్థం లో కూడా ముక్తిని పొందవచ్చు.

❖ స్నేహం ఉత్తమ గుణాలున్న వారితో చేస్తే, మంచి ఆచరణలు, ఆలోచనలు, మంచి సంస్కారాలు వస్తాయి. నీఛ సహవాసం కూడదు.

❖ భోగలాలస మితిమీరరాదు.

## రఘువంశం - Day 16

❖ వ్యసనపరులు కాకూడదు. వ్యసనాలవల్ల భవిష్యత్తు దెబ్బ తింటుంది.

❖ పితృ ఋణం గృహస్థ ధర్మం లో అత్యంత ప్రమాణము.

❖ జీవితానికి కృతకృత్యత ఉండాలి. శాస్త్రము నిర్దేశించిన ధర్మములన్నీ ఆచరించాలి.

❖ భగవంతుడు ఈ శరీరం - ఇహం లో ధర్మాచరణకి, పరం లో పరమార్ధం సాధించటానికి ఇచ్చాడు.

❖ సాధనకి మొదటి మెట్టు శ్రవణం మాత్రమే.

❖ వ్యక్తులకంటే, వ్యవస్థ చాలా ముఖ్యం.

❖ తండ్రులు గొప్పవారై, గొప్ప జీవితం కలవారైనప్పుడు వారి తరవాత తరాలపై కూడా నమ్మకం కలుగుతుంది.

❖ విద్యావంతులతో మాట్లాడుతుంటే, సంస్కారం వృద్ధి చెందుతుంది.

- విద్యావంతుల ద్వారా విన్న జ్ఞానం పుస్తకాలకన్నా గొప్పది.
- నిరంతర భోగలాలసులకి వచ్చేది రోగమే.
- భోగమునకు తగు కాళ్ళని వినియోగించి, మిగిలిన కాలాన్ని ధర్మ కార్యలకొరకు వినియోగించాలి.

## కాళిదాస రఘువంశం లోని రఘువంశ రాజులు, వారిలోని కొన్ని విశిష్ట లక్షణాలు:

రఘువంశం కావ్యం లో దిలీప చక్రవర్తి నుంచి మొదలు పెట్టి **29 చక్రవర్తుల చరిత్రను**, కొందరివి విపులం గా, మరి కొందరివి క్లుప్తం గా వివరించారు కాళిదాస మహాకవి. కాకుత్సుడు, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు, వారి సంతానం తో కలిపి దాదాపు 44గురు రఘువంశీకుల గురించిన చరిత్ర చెప్పబడింది. రఘువంశంలో చక్రవర్తులు అందరూ గొప్ప పరాక్రమవంతులే.

| | చక్రవర్తి నామము | విశిష్ట లక్షణం |
|---|---|---|
| 1) | దిలీప చక్రవర్తి | ఈశ్వరీ గుణ సంపన్నుడు. |
| 2) | రఘు చక్రవర్తి | పుణ్యశ్లోకుడు, అతి పరాక్రమవంతుడు |
| 3) | అజుడు | భార్యా వియోగ దుఃఖం లోనూ అత్యుత్తమ ధర్మ పాలన చేసినవాడు. |
| 4) | దశరథుడు | తన పరాక్రమం తో భూమండలాన్ని పాలించిన గొప్ప చక్రవర్తి. రాముని తండ్రి. |
| 5) | రామ చంద్రుడు | పితృవాక్య పరిపాలనా దక్షుడు, పరబ్రహ్మ. |
| 6) | కుశుడు | అయోధ్య నగర పునరుద్ధారకుడు. పరాక్రమశీలి. |
| 7) | అతిథి | సర్వ సమర్థుడు |
| 8) | నిషధుడు | |
| 9) | నలుడు | |

| | | |
|---|---|---|
| 10) | నభుడు | |
| 11) | పుండరీకుడు | |
| 12) | క్షేమధన్వుడు | ఎన్నో యజ్ఞములు చేసాడు |
| 13) | దేవానీకుడు | దైవ గుణాలు కలిగినవాడు. సైన్యాన్ని గొప్పగా నడిపేవాడు. |
| 14) | అహీనఘుడు | మంచి వాక్కు గలవాడు. |
| 15) | పారియాత్రుడు | |
| 16) | శిలాక్షుడు | స్థిరమైన తత్త్వం, వినయ సంపన్నుడు, ఉదార శీలుడు |
| 17) | ఉన్నాభుడు | |
| 18) | వజ్రనాభుడు | ఇంద్రతేజస్సు , గంభీరమైన కంఠం కలవాడు |
| 19) | శంఖనుడు | చక్రవర్తిగా తేజరిల్లాడు |
| 20) | వ్యశితాశ్వుడు | అశ్వినీదేవతలవలె సౌందర్యవంతుడు |
| 21) | విశ్వసహుడు | దేన్నైనా ఎదుర్కొనగలిగే వాడు. |
| 22) | హిరణ్యనాభుడు | విష్ణు అంశ వలె ఉన్నాడు. సోమయాగ, యజ్ఞ యాగాదులు చేసిన మహానుభావుడు. |
| 23) | కౌసల్యుడు | |
| 24) | బ్రహ్మిష్ఠుడు | సహజ బ్రహ్మవేత్త |
| 25) | పుత్రాక్షుడు | గురు సేవ, వినయ సంపన్నుడు. |
| 26) | పుష్యుడు | సర్వార్థ సాధకుడు, పుష్య రాగం వాలే ఉన్నాడు. |
| 27) | ధృవసంధి | శత్రువులతో ధృవమైన సంధి చేసేవాడు. |
| 28) | సుదర్శనుడు | అప్రౌఢుడు గా 6 సంవత్సరాలకి పట్టాభిషేకం జరిగింది. |

| | | |
|---|---|---|
| 29) | అగ్నివర్ణుడు | భోగ లాలస , ఎలా ఉండకూడదో తెలియచేసాడు. |

సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు!!

